అలిపిరి శ్రీవారి పాదాల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుమలకు కాలినడక మార్గ ప్రారంభంలో ఉన్న అలిపిరి శ్రీవారి పాదాల మండపం లక్ష్మీనారాయణ ఆలయాల్లో ఆదివారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆణివార ఆస్థానం మహోత్సవాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని టిటిడి అధికారులు ఘనంగా నిర్వహించారు. కొన్ని దశాబ్దాల క్రితం వరకు స్థానిక ఆలయాలలో కొనసాగిన ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం తిరిగి ఇన్నేళ్ల తర్వాత అలిపిరి పాదాల మండపంలో పునరుద్ధరిస్తూ టీటీడీ ఈవో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టీటీడీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.ఆర్. శాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమంలో పరిమళభరి తమైన పచ్చ కర్పూరం, కిచిలీ గడ్డ, పసుపు కుంకుమ చందనం సుగంధ ద్రవ్యాలు తో కూడిన లేపనాన్ని తయారుచేసి ఆలయ ప్రాంగణంలో గోడలు స్తంభాలు వాకిళ్లు పరిసరాలు ప్రాంతాలన్నింటినీ పట్టించారు. పురాతనమైన రాతి స్తంభాలను శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి పాదాల మండపం లోని వెంకటేశ్వర స్వామి వారు పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మూలమూర్తులకు వస్త్రాలను కప్పి గర్భాలయాన్ని మొత్తం అర్చకులు పండితులు పరిశుభ్రం చేశారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా సర్వాలంకార భూషితులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నూతన పరదాలను ఏర్పాటు చేశారు. ఈ ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాలుపంచుకున్న దాతలు కోలా లక్ష్మీపతి, సరోజ, పి. చంద్రకాంత్, లక్ష్మి దంపతులు, జ్యోతి, సుబ్బారాయుడు తదితరులు నూతన వస్త్రాలను స్వామివార్లకు ఆలయ ఉద్యోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవికుమార్ రెడ్డి, సూపరిండెంట్ ముని కృష్ణయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ వి .శ్రీనివాసరావు, ఆలయ పూజారి కే. మురళీకృష్ణ, అర్చక బృందం శ్రీనివాసమూర్తి, ఆలయ ఉద్యోగులు బి మునికృష్ణుడు, దేవయ్య, బి.మునిరత్నం, ఆర్ మహాలక్ష్మి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజు రెండు పూటల పళ్ళు తోముకోవాలి

బాబు జగ్ జీవన్ రామ్ పార్కులో జరిగిన ఉచిత మెడికల్ క్యాంపులో డా. సందీప్ నరహరి, డా. యామిని సాయి ప్రియ ఉద్ఘాటన

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి రోజు రెండు పూటల పళ్ళు తోముకోవాలని, ఆహారం తీసుకొన్నా ప్రతి సారి నీళ్ళతో పుక్కలించు కోవాలని ప్రముఖ దంత వైద్య నిపుణులు డా. సందీప్ నరహరి, డా. ఎన్. యామిని సాయిప్రియలు ఉద్ఘటించారు. ఆదివారం ఉదయం శ్రీ బాబు జగ్జీవన్ రామ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి సందీప్ డెంటల్ కేర్ హాస్పిటల్ సహకారంతో తిరుపతి లోని భైరాగిపాట్టెడలోని బాబు జగ్జీవన్ రామ్ పార్కులో ఉచిత దంత వైద్య శిభిరం వాకార్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారపరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సాయి సందీప్ కేర్ డెంటల్ హాస్పిటల్ అధినేతలు డా. సందీప్, డా. యామిని సాయిప్రియలు మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్న వారు పళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. పళ్ళ మధ్య ఆహారం ఇరుక్కోకుండా చూసుకోవాలని ప్రతి మూడు నెలల కు ఒకసారి బ్రష్ మార్చాలని అన్నారు. పడుకోవడానికి ముందు తీపి పదార్థాలను తీసుకోవడం మంచిది కాదని అన్నారు. పళ్ళు క్లీనింగ్ చేయించు కొనుట వలన గార తొలగించబడి పళ్ళు మరింత గట్టిగా తయారవుతుందని తెలిపారు. పళ్ళ మధ్యలో సందులు కలిగి ఉండుట వలన పన్ను మీద పన్ను కలిగి ఉండుట వలన చిగిళ్ల ఆరోగ్యం క్షీణించునని అన్నారు. వాకార్స్ అసోసియేషన్ కార్డు తీసుకొని సాయి సందీప్ కేర్ హాస్పిటల్ కు వచ్చిన వారికీ కన్సలటేషన్ పీజు లేకుండా పూర్తి బిల్లు లో 15శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శ్రీ బాబు జగ్జీవన్ రామ్ పార్క్ వాకార్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారపరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ పార్కులో గత ఐదు సంవత్సరాల నుండి వివిధ రంగాల డాక్టలను పిలిచి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని అన్నారు. సాయి సందీప్ హాస్పిటల్ తరపున వాకార్స్ కి 10శాతం పీజు రాయితీ ఇవ్వడం సంతోషంచదగ్గ విషయ మని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ పార్క్ వాకార్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆనంద్ రాజు, నాయకులు వెంకటరమణ రెడ్డి, వేణు రాయల్, జమాల్ వల్లి, కుమారస్వామి నాయుడు, మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. బాలసుబ్రమన్యం, ఆధార్ పౌడెసన్ అధ్యక్షులు షేక్ రఫీ, పెదరాయుడు, కత్తి శివమణి మరియు సాయి సందీప్ డెంటల్ కేర్ హాస్పిటల్ డాక్టర్లు సుధీర్, గాయత్రీ, జ్యోస్నా, హేమలత, హిందూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో 165మందికి పళ్ళను చెకప్, షుగర్, బీపీ చెకప్ చేశారు.

ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీలను సబ్ ట్రెజరీ అధికారులు ఆన్లైన్లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి గురు రాజారావు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్జీవో భవనంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు యూనిట్ వారు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి గురు రాజారావు మాట్లాడుతూ... ప్రభుత్వం 70 ఏళ్ల పైబడిన ఫ్యామిలీ పెన్షనర్లకు 7 శాతం అదనపు పెన్షన్ అందజేస్తుందని అయితే పెన్షనర్ల పుట్టిన తేదీలను ఆన్లైన్లో నమోదు చేయకపోవడం వల్ల 70 ఏళ్ల పైబడిన వారు 7 శాతం అదనపు పెన్షన్ బకాయిలను పొందలేక పోతున్నారన్నారు. జూలై 2018 నుండి జూలై 2021 వరకు చెల్లించవలసిన నాలుగు విడతల డి ఆర్ బకాయిలను ఏప్రిల్ 2020 నుండి డిసెంబర్ 2021 వరకు చెల్లించవలసిన పిఆర్సి బకాయిలు రాష్ట్ర ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ఆలోచించి వీలైనంత తొందరగా డిసెంబర్ 2024 లోపు చెల్లించాలని కోరారు. పలమనేరు సబ్ ట్రెజరీ అధికారి ముని కృష్ణయ్య వారి సిబ్బంది సహకారంతో దాదాపు 300 మంది పెన్షనర్లకు ఫారం 16 అందజేయడం జరిగిందని అన్నారు. వారు అందజేసిన 16 పారంలు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పక్షాన సభ్యులకు ఈనాడు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అందజేయడం జరిగిందన్నారు. జనవరి 20 22 నుండి జూన్ 20 23 వరకు రావలసిన డిఆర్ కాయలను మూడు సమాన వాయిదాలతో చెల్లిస్తానన్న వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్,వీరభద్ర గౌడు, అక్బర్ బాషా, నారాయణ, చంద్రశేఖరయ్య, గుణశేఖర్, గోవిందయ్య, రమేష్ బాబు, చక్రపాణి శెట్టి, భాస్కరుడు, కేశవరెడ్డి, సరస్వతమ్మ,మస్తానీ, రామానాయుడు, నజీర్ భాష,సోమశేఖర్,జయరాం,అంజప్ప, పాండురంగయ్య, నిజాం సాహెబ్, సెల్వ కుమార్,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

3ప్రాంతాల్లో 19ఎర్రచందనం దుంగలు స్వాధీనం: తమిళ స్మగ్లర్లు అరెస్టు



విశాలాంధ్ర- తిరుపతి : రాజంపేట, తిరుపతి జిల్లాల్లోని మూడు ప్రాంతాల్లో 19ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 20మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్సు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తమ హెచ్ఓడీ, కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన మూడు ఆర్ఎస్ఐలు సురేష్ బాబు, వై.విశ్వనాథ్, కేఎస్కే. లింగాధర్ టీమ్ లు తిరుపతి టాస్క్ ఫోర్సు కార్యాలయం నుంచి మూడు ప్రాంతాలకు కూంబింగ్ చేపట్టారు. ఒక టీమ్ అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు సెక్షన్ చాకిరేవు కోనం సమీపంలో అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మరో టీమ్ అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజి ఫింఛా సెక్షన్ దిన్నెల ఫారెస్టు బీటు, చిట్టికురవ రాస్తా కోన సమీపంలోని నిషేధిత అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఒంకొక టీమ్ తిరుపతి జిల్లా నాగపట్ల సెక్షన్లోని తిరుపతి పీలేరు రోడ్డులో గల వెంకట పద్మావతీ ఇనిస్టిట్యూట్ కళాశాల ఎదరుగా ఉన్న అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఆ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని మూడు వైపుల నుంచి టాస్క్ ఫోర్సు టీమ్ లు చుట్టుముట్టే అరెస్టు చేయగలిగారు. వీరిని అరెస్టు చేసి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కేసులను సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ చెరుకూరి షఫీ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరికొంతమంది అడవుల్లో ఉన్నారని సమాచారం అందుకోవడంతో, మరికొన్ని బలగాలు అడవిలో కూంబింగ్ చేపడుతున్నాయని తెలిపారు. ఎర్రచందనం దుంగల విలువ రూ.50లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. కడప పరిధిలో మరో 32 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఏడుగురు అరెస్టు అదే విధంగా శనివారం కడప సబ్ కంట్రోల్ పరిదిలో మరో 32ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఆర్ఐ చిరంజీవులుకు చెందిన రెండు టీమ్ లు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపడుతున్నాయి. ఆర్ఎస్ఐ నరేష్ కు చెందిన టీమ్ గోపవరం పిపికుంట రిజర్వు ఫారెస్టులో కూంబింగ్ నిర్వహిస్తుండగా, బ్రాహ్మణ పల్లి వద్ద ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతున్న వ్యక్తులను గమనించి వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. వారిలో ముగ్గురిని అరెస్టు చేయగా, వారిని కడప జిల్ల గోవపరం మండలం పీపీకుంటకు చెందిన శివ (40), ఓబులేసు (60), చెన్నయ్య(55)లుగా గుర్తించి వారి నుంచి 19ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. మరో ఆర్ఎస్ఐ రాఘవేంద్ర టీమ్ చింతలకుంట ఫారెస్టు బీటులోని బీడిబావి సెక్షన్ లో కూంబింగ్ చేస్తుండగా, కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టగా వారిలో నలుగురిని పట్టుకున్నారు. వారిని అన్నమయ్య జిల్లా నందలూరు మండలానికి చెందిన కనకదుర్గయ్య (51), నరసింహులు (43) రాజంపేట మండలం పి. వెంకటేశు (35), కోడూరు మండలం పరుశురాం (35)లుగా గుర్తించారు. వీరి నుంచి 13ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

నిబంధనల ప్రకారమే ఆలయాల జీర్ణోద్ధరణకు శ్రీవాణి నిధులు

- ట్రస్టు నిధులు దుర్వినియోగం అవుతున్నాయన్న ప్రచారాన్ని నమ్మకండి- డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణకు నిబంధనల ప్రకారమే శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఆదివారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఇందులో మంచిర్యాలకు చెందిన శ్రీ శ్రీకాంత్, చెన్నైకి చెందిన శ్రీ వెంకటేష్ అనే భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానమిస్తూ దాదాపు 9 లక్షల మంది భక్తులు ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్టుకు దాదాపు రూ.880 కోట్ల విరాళాలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ నిధులతో దాదాపు 2500 ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా రూ.5 వేలు అందిస్తున్నట్టు చెప్పారు. శ్రీవాణి ట్రస్టు నిధులు దుర్వినియోగమయ్యాయని ఇటీవల కొంతమంది దుష్ప్రచారం చేశారని, భక్తులు ఇలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని మంచినీళ్ల గుంటను అభివృద్ధి చేసి శ్రీ గోవిందరాజ స్వామివారి విగ్రహాన్ని ప్రజలు చూసే అవకాశం కల్పిస్తామన్నారు. ప్రవీణ్ కుమార్ - మహారాష్ట్ర ప్రశ్న: అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్ లైన్లో కూడా ఇవ్వండి. ఈవో : ఎక్కువమంది భక్తులకు సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ఆన్లైన్లో అంగప్రదక్షిణ టోకెన్లు జారీ చేస్తున్నాం.స్వామి - అనంతపురం ప్రశ్న: శ్రీవారి సేవకు వచ్చాము. ఫోన్ నెంబర్ మార్చాలని విజ్ఞప్తి చేశాం. కొత్త నెంబర్ తో నమోదు చేసుకోవడానికి వీలు కావడం లేదు. ఈవో : తప్పకుండా మార్పు చేస్తాం. శంకర్ గౌడ్ - హైదరాబాద్ ప్రశ్న: రూ.300/- దర్శన టికెట్లు మూడు నెలల ముందుగా విడుదల చేస్తున్నారు. మహిళలకు ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఒక నెల ముందు విడుదల చేయండి. ఈవో : ఎక్కువమంది భక్తుల కోరిక మేరకు మూడు నెలల ముందుగా రూ.300/- దర్శన టికెట్లు విడుదల చేస్తున్నాం. ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి 4 వేల రూ.300/- దర్శన టికెట్లు టికెట్లు అదనంగా విడుదల చేస్తాం. దుర్గాప్రసాద్ - అనకాపల్లి ప్రశ్న : లక్కీ డిప్ లో ఆర్జిత్ సేవా టికెట్లు దొరకడం లేదు. ఈవో : లక్కీ డిప్ లో ఆర్జిత్ సేవా టికెట్లు తక్కువగా ఉన్నాయి. స్వామివారిని ప్రార్థించి ప్రయత్నించండి. హరి - మంచిర్యాల ప్రశ్న : సీనియర్ సిటిజన్లకు కాటేజీల్లో గ్రౌండ్ ఫ్లోర్ వచ్చేలా చూడండి. ఈవో : రిసెప్షన్ అధికారులకు ఈ మేరకు ఆదేశాలిస్తాం. మనోహర్ - జగిత్యాల ప్రశ్న : తలనీలాలు సమర్పించే ప్రాంతంలో క్షురకులు డబ్బులు అడగకుండా కంట్రోల్ చేయండి. ఈవో : భక్తులు ఎవరూ డబ్బులు ఇవ్వకపోతే సమస్య పరిష్కారం అవుతుంది. క్షురకులు డబ్బులు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. తరచుగా కౌన్సెలింగ్ ఇస్తున్నాం. కర్నూలు - రతీదేవి ప్రశ్న : శ్రీవారి సేవకులకు సేవాసదన్లో అన్నప్రసాదాలు అందించండి. ఈవో : శ్రీవారి సేవకుల కోసం వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ప్రత్యేక హాలు కేటాయించి అన్నప్రసాదాలు అందిస్తున్నాం. సేవాసదనంలో అన్న ప్రసాదాలు అందించే విషయాన్ని పరిశీలిస్తాం. రవికుమార్, బెంగళూరు, సుహాసిని- నంద్యాల ప్రశ్న : బంగారు వాకిలి వద్ద టీటీడీ సిబ్బంది భక్తులను లాగేస్తున్నారు. ఈవో : భక్తులు సంతృప్తికరంగా దర్శనం చేసుకునేలా మహద్వారం నుంచి గర్భాలయం వరకు ఒకే వరుస విధానాన్ని అమలు చేస్తున్నాం. రెడ్డి - రాయచోటి ప్రశ్న: రైల్వే స్టేషన్, విష్ణునివాసం ప్రాంతాల్లో భిక్షాటకులు, అపరిచిత వ్యక్తుల సంచారం ఎక్కువగా ఉంది. విష్ణునివాసంలో ఎస్ఎస్డి టోకెన్లకు సంబంధించి సూచిక బోర్డు లేదు. ఈవో : రైల్వే స్టేషన్, విష్ణు నివాసం ప్రాంతాల్లో భిక్షాటకులు, అపరిచిత వ్యక్తుల సంచారంపై జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తాం. విష్ణు నివాసంలో ఎస్ఎస్డి టోకెన్లకు సంబంధించి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.మణికంఠ - పలమనేరు ప్రశ్న : లడ్డూ కౌంటర్ వద్ద కుటుంబ సభ్యులందరూ వెళితేనే లడ్డూలు ఇస్తున్నారు. లేకపోతే ఇవ్వడం లేదు. ఈవో : దళారులను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. భక్తులు సహకరించగలరు.మునిలక్ష్మీ - నెల్లూరు ప్రశ్న: ఆర్జిత సేవలు, వర్చువల్ సేవలు ఒకేరోజు ఆన్లైన్లో విడుదల చేస్తున్నారు. దీనివల్ల భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వేరే వేరే రోజుల్లో విడుదల చేయండి. ఈవో: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.శ్రీరామ్ - విశాఖప్రశ్న : వికలాంగులను, వృద్ధులను ఒకేసారి కాకుండా వేరువేరుగా దర్శనానికి పంపండి. ఈవో : అలాగే పంపుతాం. హనుమంతరావు - గుంటూరు ప్రశ్న : తిరుమలలో గది తీసుకున్నాం. రీఫండ్ రాలేదు. ఈవో : మీకు ఫోన్ చేసి రీఫండ్ వివరాలు తెలియజేస్తాం. వేణుగోపాల్ - హైదరాబాద్ ప్రశ్న : ఎస్వీబీసి తెలుగు ఛానల్ లో ఇతర భాషల కార్యక్రమాలను నిలుపుదల చేయండి. ఈవో : భక్తులకు సౌకర్యంగా ఉండేలా కార్యక్రమాలు ప్రసారం చేస్తాం. రాజు - వనపర్తి ప్రశ్న : శ్రీవారి మెట్టు మార్గంలో లగేజ్ డిపాజిట్ చేసి నడిచి వచ్చాం. తిరుమలలో తిరిగి తీసుకోవడం ఇబ్బందిగా మారింది. ఈవో : లగేజ్ కలెక్షన్, డెలివరీ సిస్టం పేరుతో నూతన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ఈ వ్యవస్థలో క్యూఆర్ కోడ్ స్లిప్ జారీ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లగేజీ అందజేస్తాం. ఈశ్వర్ ప్రసాద్ - ఐరాల ప్రశ్న : శ్రీవారి మెట్టు మార్గంలో అల్పాహారం కోసం దుకాణాల వద్ద అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఈవో : అధిక ధరలు వసూలు చేస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకుంటాం. శ్రీవారి మెట్టు మార్గం మొదట్లో అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. మధు కులకర్ణి - కర్ణాటక ప్రశ్న : తిరుమలలో గదులు పొందిన భక్తులు మరో రెండు రోజులు పొడిగించుకునే అవకాశం కల్పించండి. ఈవో : తిరుమలలో గదుల లభ్యత పరిమితంగా ఉంది. ఎక్కువమంది భక్తులకు అవకాశం కల్పించాలి కావున 2 రోజులు పొడిగించుకునే అవకాశం లేదు. వెంకటరమణమూర్తి - హైదరాబాద్ప్రశ్న : ఎన్నారై భక్తురాలు దర్శన టికెట్ కోసం ప్రయత్నిస్తే ఇవ్వలేదు. ఈవో : ఎన్నారైలు తమ అర్హతను చూపితే 300 రూపాయలు టికెట్ జారీచేసి స్వామివారి దర్శనం కల్పిస్తున్నాం. రామిరెడ్డి - కర్నూలుప్రశ్న : కర్నూలులో శ్రీవారి లడ్డూలు పొందే అవకాశం కల్పించండి. ఈవో : హైదరాబాదుకు లడ్డూలు తీసుకువెళ్లే వాహనం ద్వారా కర్నూలులో ప్రయోగాత్మకంగా వెయ్యి లడ్డూలతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తాం. ఈ కార్యక్రమంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, అన్న ప్రసాదం ప్రత్యేకాధికారి శాస్త్రి, విజివో బాలిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేడియాలజిస్టుల పాత్ర చాలా కీలకమైనది

విశాలాంధ్ర- తిరుపతి: స్విమ్స్ రేడియాలజీ విభాగం మరియు ఇండియన్ సొసైటీ అఫ్ రేడియోగ్రాఫర్స్- టెక్నాలజీస్ట్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం మరియు వర్క్ షాప్ విజయవంతంవైద్య రంగంలో రేడియాలజిస్టుల పాత్ర చాలా కీలకమైనది శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పటల్ నందు రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో అనే అంశము పై సీ.ఎం.ఈ కార్యక్రమాన్ని టిటిడి విద్యా వైద్య విభాగం జేఈవో, స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదా భార్గవి ఐ.ఏ.ఎస్, రిజిస్ట్రార్ డాక్టర్. అపర్ణ బిట్లా, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్.విజయలక్ష్మి, డాక్టర్. పన్నీర్ సెల్వం, డాక్టర్.దాని యల్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్ తెలియచేశారు.టిటిడి విద్యా వైద్య విభాగం జేఈవో స్విమ్స్ డైరెక్టర్ మరియు ఉపకులపతి సదా భార్గవి మాట్లాడుతూ వ్యాధుల నిర్ధారణలో రేడియాలజీ విభాగం పాత్ర కీలకమైనదని సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న తరుణంలో రేడియాలజిస్టులు రేడియాలజీ రంగంలో ఆధునిక పోకడలను అంది పుచ్చుకుని క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాలానగుణంగా వ్యాధి నిర్ధారణ చికిత్స పద్ధతులలో ఇంటర్వెంషనల్ రేడియాలజీ ప్రక్రియలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు రానున్న రోజులలో ఇలాంటి వర్క్ షాపులు మరిన్ని నిర్వహించుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు ఇందుకు కావలసిన సహాయ సహకారాలు టీ.టీ.డీ అందిస్తుందని తెలియజేశారు.రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ క్లుప్తంగా అనేది రేడియాలజీ లోని ఒక ప్రతేక విభాగం ఈ భాగంలో అల్ట్రాసౌండ్, సిటీస్కాన్, మొదలగు పరికరాలను ఉపయోగించి వ్యాధి నిర్ధారణ చికిత్సలు చేయబడతాయి. ఆపరేషన్ తో పోలిస్తే ఈ పద్ధతిలో చికిత్స చేయడం వలన చిన్న కోత రంధ్రము అవసరం అవుతుంది అతి తక్కువ సమయంలో పేషంట్ కోలుకోవడం జరుగుతుంది. హాస్పటల్ లో ఉండవలసిన సమయం కూడా తక్కువ విధానము వలన ఇన్ఫెక్షన్, బ్లీడింగ్, మొదలగు కాంప్లికేషన్స్ కూడా తక్కువగా సంభవిస్తాయి. రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులు రక్తనాళాల వాపు క్యాన్సర్ కు సంబంధించిన గడ్డలను నయం చేయుటకు అలా అలాగే ఇన్ఫెక్షన్స్ వలన కలిగే చీమగడ్డలను నయం చేయుటకు వీలవుతుందని తెలియజేశారు. గత 10 సంవత్సరాలలో రేడియాలజీ టెక్నాలజీలో వచ్చిన వినూతమైన మార్పుల వలన ఇంటర్వెంషనల్ రేడియాలజీ ద్వారా వివిధా రకాలైన వ్యాధులకు చికిత్స చేయడానికి వీలవుతుందని తెలియజేశారు.తదనంతరం చెన్నై నగరానికి చెందిన డాక్టర్. పన్నీరు సెల్వం, డాక్టర్. డానియల్ గార్లకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదా భార్గవి గారు జ్ఞాపికను అందజేసి దృశ్యాలతో సన్మానించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదా భార్గవికి రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి జ్ఞాపికను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేడియాలజీ విభాగపు వైద్యులు, రేడియాలజిస్టులు, టెక్నీషియన్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు “ఆర్కే అబాకస్ “

- విద్యార్థులకు సులభ మార్గంలో గణిత అధ్యయనం

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థులకు సులభ మార్గంలో గణిత అధ్యయనం చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు “ఆర్కే అబాకస్ “ బంగారుబాట వేస్తున్నదని తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. తిరుపతిలోని స్థానిక ఎంఆర్ పల్లి లోని ఆర్కే అబాకస్ పాఠశాలలో సులభ మార్గంలో విద్యార్థులకు సాధారణమైన అసాధారణమైన గణిత లెక్కలను సులభంగా నేర్పించడం జరుగుతుందని, అబాకస్ విద్యను అతి తక్కువ ఖర్చుతో విద్యార్థిని విద్యార్థులకు అందించే అత్యుత్తమమైన విలువైన సమయంలో సమయాన్ని వృధా కాకుండా శిక్షణ ఇస్తున్న ఏకాక సంస్థ ఆర్కే అబాకస్ అని ఆ సంస్థ డైరెక్టర్ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలలో అబాకస్ విద్యను అందించడం ద్వారా అతి చిన్న వయసులోనే గణిత మేధావులుగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. అక్షరమే ఆయుధంగా సులభమైన గణిత సమస్యలను వయసులోనే విద్యార్థులు పరిష్కరించేందుకు అబాకస్ అత్యుత్తమైన సంస్థ అన్నారు. చిన్నపిల్లలకు చిన్న వయసులోనే అబాకస్ విద్యను అందించడం ద్వారా నాలుగు, ఐదు,ఆరు, ఏడు తరగతులలో రాష్ట్ర జాతీయ స్థాయిలో నిర్వహించే సైనిక, నవోదయ, ఐఐటి, త్రిబుల్ ఐటీ, ఒలంపియాడ్, రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీఆర్జేసీ వంటి పోటీ పరీక్షల్లో గణితంలోని సమస్యలను సులభంగా అతి తక్కువ సమయంలో పరిష్కరించేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. అబాకస్ శిక్షణలో ఎటువంటి ప్రత్యేకమైన సిలబస్ అనేది పాఠ్యాంశాలు అనేటివి ఉండవని విద్యార్థుల చిన్న పిల్లల సామర్థ్యాన్ని బట్టి వారి తెలివితేటలను బట్టి గణిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే సూచనలు సలహాలు, చిట్కాలు వివిధ మార్గాల ద్వారా వివిధ బోధన పద్ధతుల ద్వారా వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ అబాకస్ శిక్షణను ఎమ్మార్పల్లిలో ప్రధాన కేంద్రంగా అన్నారావు సర్కిల్లో ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశామని భవిష్యత్తులో అన్నమయ్య సర్కిల్లో కూడా మరొక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గణితంలో వివిధ రకాల సమస్యలను ఎటువంటి ట్యాబులను వినియోగించకుండా తమ శిక్షణ ద్వారా విద్యార్థులు అవలీలగా గణిత సమస్యలకు పరిష్కారం క్షణకాలంలో పరిష్కరిస్తారన్నారు. విద్యార్థులకు చిన్నవయసులో అబాకస్ శిక్షణ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎన్నో గణిత సమస్యలను పరిష్కారాలకు మార్గం సుగమం అవుతుందన్నారు. చిన్నపిల్లలకు చిన్న వయసులో మొబైల్, ట్యాబ్ లు, చరవాణిలు ఇవ్వడం ద్వారా వారి ఏకాగ్రత కోల్పోతుందన్నారు. పాఠశాల అయిపోయిన తర్వాత ప్రారంభం అయ్యే ముందు ఉదయం, సాయంకాలం రెండు పూటలా అబాకస్ తరగతులు క్రమ పద్ధతిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం అబాకస్ కాంపిటీషన్లో ఆర్కే అబాకస్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని ఇందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ అబాకస్ పోటీలు జరిగిన ఆర్కే అబాకస్ విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షల్లో కూడా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాల మేరకు విజయం సాధిస్తున్నారన్నారు. ఆర్కే అబాకస్ సెంటర్లో ప్రత్యేకమైన అనుభవం కలిగిన పీహెచ్డీ పట్టా పొందిన సీనియర్ అధ్యాపకులచే గణిత సమస్యలకు సంబంధించిన శిక్షణ అత్యుత్తమంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు పిల్లలకి గణిత సాధన కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా ఉచిత అబాక శిక్షణ అందిస్తూ వివిధ రకాల పేద ప్రజల విద్యార్థులకు తమ వంతు సహాయంగా విరారా విరాళాలు అందిస్తూ సేవా రంగంలో కూడా ఆర్కే అబాకస్ ముందుకు దూసుకెళ్తుందని వివరించారు. వివిధ సేవా సంస్థలలో పనిచేసే పేద విద్యార్థుల పిల్లలకు 20 నుంచి 50% వరకు ఫీజు తగ్గించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా వేసవి శిక్షణ కేంద్రాలను, క్యాంపులను ఏర్పాటు చేస్తామని అన్నారు. మరిన్ని వివరాలకు ఎంఆర్ పల్లి లోని ఆర్కే అబాకస్ సెంటర్ ను సంప్రదించాలన్నారు.

జూలై 30న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో

తులసి మహత్యం ఉత్సవం

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 30వ తేదీ తులసి మహత్యం ఉత్సవం ఘనంగా జరగనుంది.స్వామివారికి తులసి దళం అత్యంత ప్రీతికరమైనది. శ్రావణ శుద్ధ ద్వాదశినాడు తులసి ఆవిర్భావం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఉదయం 7.30 నుండి 8.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామి వారు గరుడ వాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్వామివారి ఆస్థానం ఘనంగా జరగనుంది. ఇందులో అర్చకులు తులసి మహత్యం పఠనం చేస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

రచయిత సుంకోజి దేవేంద్రాచారికి కే. ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారం

విశాలాంధ్ర-పలమనేరు:తన తల్లి కే.యన్. జయమ్మ జ్ఞాపకార్థం సాహిత్యరంగంలో ప్రగతిశీలభావాలతో ఉత్తమ సాహిత్య కృషి చేస్తున్న సాహిత్యకారులకు రెండు సంవత్సరాలకు ఒకసారి కే.ఎన్ జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని ఇవ్వాలని నిర్ణయించామని పురస్కార గ్రహీతకు పురస్కారంతో పాటు 25,000/- రూపాయల నగదుఅందచేస్తామని పలమనేరు బాలాజీ (9440995010) తెలిపారు.బహుజన జీవితాన్ని దుఃఖాన్ని పోరాటాన్ని తన రచనల్లోప్రతిభావంతంగా ఆవిష్కరిస్తున్న సృజనకారుడు కవి చిత్రకారుడు నవలాకారుడు “అన్నం గుడ్డ” కథాలి రచయిత, “నీరు నేల మనిషి” నవలా రచయిత సుంకోజి దేవేంద్రాచారి(49)కి తన సాహిత్య కృషిని గౌరవిస్తూ మొట్టమొదటి కే.ఎన్ జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని 2022-23 సంవత్సరాలకు గాను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం పలమనేరు-గంగవరం సాయి గార్డెన్ సిటీలోని కళామందిరంలో జరిగే సాహిత్య సభలో సుంకోజి దేవేంద్రాచారికి 25వేల రూపాయల నగదు సహా పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త ఆర్.యం. ఉమామహేశ్వరరావు, సి.భానుమూర్తి రెడ్డి (సీనియర్ కథా రచయిత లేట్ శ్రీ సి.వేణు గారి కుమారుడు) నాయుని చంద్రశేఖర మూర్తి ద్వారా అందజేస్తామని పలమనేరు బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కట్టమంచి బాలకృష్ణా రెడ్డి జి.వెంకట కృష్ణ ,వి.ఆర్. రాసాని డా.కె. రామలక్ష్మి లోసారి సుధాకర్,సాకం నాగరాజ పల్లిపట్టు నాగరాజు వంగాల సంపత్ రెడ్డి(సాహితీ గోదావరి) గంటా మోహన్ తోపాటు పాల్గొన్నారు.

చెవిరెడ్డి ప్రజల డేటాను

సంఘవిద్రోహులకు అందిస్తున్నారు:దేవర మనోహర్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజల డేటాను సంఘవిద్రోహులకు అందిస్తున్నారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ ఆరోపించారు. ఈ విషయం పై జనసేన పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. వాలంటీర్స్ ద్వారా 3లక్షల మంది వ్యక్తగత డేటా చోరీకి గురైందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ ఓ ప్రకటనలో తీవ్ర ఆరోపణలు చేశారు.రాజముద్ర వేసి ఉన్న ఎమ్మెల్యే సమాచార సేకరణ పత్రాన్ని మనోహర్ మీడియా ఎదుట పెట్టారు. నగదు, బంగారం వివరాలు తప్ప సున్నితమైన డేటాను హ్యాబిటేషన్ వారిగా చోరీ చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డేటా మొత్తాన్ని హైదరాబాద్ నానక్ రామగూడలోని వర్ర రవీంద్రకు చెందిన ఎఫ్ఒఎ కంపెనీ చేతిలో పెట్టారని అక్కడ నుంచి ఈ డేటా సంఘ విద్రోహక శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆరోపించారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం లేదా..? ఆర్టికల్ 21 ప్రకారం బాద్యులు కారా అని ప్రశ్నించారు. 175 నియోజకవర్గాల్లో ఎక్కడా జరగని విధంగా చంద్రగిరిలో డేటా చోరీ జరిగిందని సెక్షన్ 411, 454,456,504,506 ప్రకారం ఎమ్మెల్యే శిక్షార్హుడన్నారు. యుఐడి, గవర్నర్, ఎన్.హెచ్.ఆర్.సి, హైకోర్టు చీఫ్ జస్టిస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కు ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా ఇంత భారీ ఎత్తున డేటా చోరికి పాల్పడుతున్న ఎమ్మెల్యేని అరెస్ట్ చేయాలని మనోహర్ డిమాండ్ చేసారు.

అమ్మవారిని దర్శనానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి శనివారం రాత్రి నుంచి కొండపై చేరుకున్నారు ఉదయాన్నే ఐదు గంటల నుంచి క్యూలైన్లందు బారెలు చేరారు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ఈవో చంద్రమౌళి సిబ్బందికి సూచనలు ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు తీర్థప్రసాదాలు అందేలా ఆదేశాలు జారీ చేశారు. ఆషాడ మాసం ఆఖరి ఆదివారం కనుక అత్యంత వైభవంగా అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు చిన్నపిల్లలు మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. వేపాకు బెల్లం బియ్యం పప్పులు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఆషాడ మాసం ప్రత్యేక పూజలు విశేషం ఉంటుందని భక్తులు కోర్కెలు తీరుతాయని అమ్మవారికి అధిక సంఖ్యలో ముడుపులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి హెలన్ ఆధ్వర్యంలో బి. యస్. కంద్రిగ పచాలమ్మ గుడి వద్ద నుండి ప్రారంభమయ్యే భవిష్యత్తు కు గ్యారంటీ బస్సు యాత్ర కు వరదయ్యపాళెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి. యుగంధర్ రెడ్డి అధ్యక్షతన పార్టీ బూత్స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల అన్నీ కమిటీలలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి బి యన్ కంద్రిగ, వరదయ్యపాలెంలో కొనసాగిన బస్సు యాత్ర సాగిందిం. అనంతరం జరిగిన రచ్చబండ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు తో ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ లకు అన్యాయం జరిగిందని వాలంటరీ వ్యవస్థ సరిగాలేదని దిగజారుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సభ్యులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

తుప్పు పడుతున్న పనిముట్లను కార్మికులకు ఇవ్వండి: ఏఐటియుసి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ ఇతర కార్మిక వృత్తిదారులకు ఇవ్వడానికి వారి సంక్షేమ బోర్డు కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పనిముట్లు వస్తువులను కార్మికులకు వెంటనే అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ)జిల్లా సహాయ కార్యదర్శి ఆ చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈరోజు వరదయ్యపాలెం మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను రాష్ట్ర ప్రభుత్వం సుమారు 150 కోట్లను పక్కదారి పట్టించిందని వాటిని వెంటనే సంక్షేమ బోర్డుకి జమ చేసి 2018 నుంచి ఉన్నటువంటి 32 వేల క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐటీయూసి సత్యవేడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత భవన ఇతర నిర్మాణరంగం చానా పెద్దదని 40 శాతం మంది ప్రజలు దీనిపై ఆధారపడి బతుకుతున్నారని ఇలాంటి రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు చేయాలని ఇతర రంగాలకు మళ్లించకూడదని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు అలాగే ధనవంతులుగా ఉన్న బిల్డర్స్ కు ఉన్న గ్రూప్ ఇన్సూరెన్స్ నిర్మాణ కార్మికులకు వర్తింపజేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావ గురవయ్య సుబ్రమణ్యం తరుణ్ కుమార్ శారద శ్రీనివాస రావు రవి యూసుఫ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎస్ .నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర- చిత్తూరు : ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, సేల్స్‌మాన్‌ల సమావేశం చిత్తూరులోని మిట్టూరులో జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, సేల్స్ మాన్ క్యాటగిరీలకు ప్రభుత్వం కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరిని ప్రభుత్వ అప్కాస్ లో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికుల చట్టం ప్రకారం రాయితీ కల్పించాలని, సూపర్వైజర్లను సేల్స్ మ్యాన్‌ల వద్ద గ్యారెంటీ, వాల్యుయేషన్, ప్రభుత్వ ఉద్యోగుల వద్ద సూరిటి,ఐదు లక్షల షూరిటి పేరుతో మద్యం దుకాణ సిబ్బందిని వేధించడం మానుకోవాలన్నారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి.గోపీనాథ్, కే.మణి, దాసరి చంద్ర, కే.రమాదేవి, పి.రఘు, పేనుమూరు బాబులు పాల్గొని ప్రసంగించారు.

వినాయక ఉన్నత పాఠశాలకు ఉత్తమ పాఠశాల అవార్డు

విశాలాంధ్ర - కుప్పం : కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఇండియన్ ఐకాన్ కుప్పం మండలం తంబిగానిపల్లి వినాయక ఉన్నత పాఠశాల కు 2023 వ సంవత్సర ఉత్తమ పాఠశాల అవార్డు ప్రదానం చేశారు. ఆదివారం ఢిల్లీ లోని వివాంత తాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాండిచ్చేరి లెఫ్ట్ గవర్నర్ కిరణ్ బేడీ చేతుల మీదుగా ఈ అవార్డును వినాయక పాఠశాల అధినేత డా. ఎం. క్రిష్ణ అందుకున్నారు. ఈ అవార్డుల ప్రధానం కార్యక్రమం లో ఢిల్లీ దక్షిణ జిల్లా కలెక్టర్ మీకల చైతన్య ప్రసాద్ మరియు కేంద్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు అని డా. ఎం. క్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ డా. ఎం.క్రిష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు మా పాఠశాల కు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని భవిష్యత్తు లో మరిన్ని ఉన్నతమైన అవార్డులు రావడానికి సాయ శక్తులా కృషి చేస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి:సర్పంచ్

విశాలాంధ్ర - రామకుప్పం : విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని బందార్ల పల్లి పంచాయతీ సర్పంచ్ రాజగోపాల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు నవ సమాజ ఫెడరేషన్ వారి ఆధ్వర్యం లో గురుకుల పాఠశాల మరియు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రాజేంద్ర విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బందార్లపల్లి పంచాయతీ సర్పంచ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఉత్తమ చదువులకు క్రమశిక్షణ తోడైతే మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉందని తద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకు రావడానికి ఆస్కారం ఉందన్నారు .అదేవిధంగా ఎన్ఎస్ఎఫ్ సంస్థ విధ్యార్థులను ప్రోత్సహించేందుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా నే జాతీయ స్థాయిలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు సంస్థ వ్యవస్థాపకులు నీరుగుట్ట నగేష్ కు వరించడం అభినందనీయమైన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హద్దులు దాటుతున్న గంజాయికి కళ్లెం

గట్టి నిఘా నీడలో మండలం

విశాలాంధ్ర - వి కోట : జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాలమేరకు మండలంలో అక్రమ మాదక దరవ్యాలు, మత్తుపదార్థాల అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై స్థానిక అర్బన్ సిఐ ఎం. ఆశీర్వాదం గట్టి నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 12 మంది ని అరెస్టు చేసి వారి వద్ద నుండి 16 కిలోల గంజాయిని అలాగే రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై ఆదివారం స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్ లో విలేఖరులతో సమావేశం ఏర్పాటుచేసిన సిఐ. ఆశీర్వాదం మాట్లాడుతూ శనివారం వి. కోట-పేర్నంబట్ రహదారిపై నాయకనేరి వద్ద నిర్వహిస్తున్న వాహనాల తనిఖీ ల్లో రెండు ద్విచక్ర వాహనాలలో అనుమానాస్పదంగా కనబడిన తమిళనాడు కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీలు చేయగా వారి వద్ద గంజాయి గుర్తించామని అనంతరం వారిని విచారించగా మండలంలోని చింతమాకులపల్లి పంచాయతీ కుదువగడ్డ గ్రామానికి చెందిన సుబ్రమణ్యం నుండి గంజాయిని కొనుగోలు చేసి తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్ కు తీసుకువెళుతున్నట్లు అదుపులో ఉన్న ఆసిఫ్ రెహమాన్ (22)(ఇమ్రాన్ అహ్మద్ (21)కైసర్ హుస్సేన్ (21) ఒప్పుకోవడంతో వారివద్ద ఉన్న 5 కిలోల గంజాయిని అలాగే రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేసేందుకు గట్టి చర్యలు చేపడుతున్నమన్నారు. యువకులు మత్తుపదార్థాల కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై మనోహర్, ఏ ఎస్సై టి. జయకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు: వాహనం స్వాధీనం

విశాలాంధ్ర - రామకుప్పం : అక్రమంగా కర్నాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముందస్తు సమాచారం మేరకు ఆదివారం దండికుప్పం నుండి గోవిందపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మారుతి ఓమినీ వ్యాన్ ను అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అందులో కర్నాటక రాష్ట్రానికి చెందిన సుమారు 384 మద్యం పాకెట్ల ను స్వాధీనం చేసుకుని భూమండ్లపురం గ్రామానికి చెందిన పరందామప్ప కుమారుడు బాలచంద్ర 26 అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

జీడీ నెల్లూరులో పట్టుకోల్పోతున్న టిడిపి..!!

- వీడని అంతర్గత కుమ్ములాటలు - జిల్లాలో పెద్దలే క్యాడర్ దెబ్బతీస్తున్నారనే ఆరోపణలు - ఇంచార్జి కి సైతం శిరోభారం
- సమన్వయకర్త బాధ్యత తప్పించిన అధిష్టానం - అయోమయంలో ద్వితీయ శ్రేణి తమ్ముళ్లు

విశాలాంధ్ర- వెదురుకుప్పం: రాష్ట్రమంతా రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ఆయా రాజకీయ పార్టీలు ఇప్పటికే సిద్ధమవుతున్న వాతావరణం కనిపిస్తోంది. ఈ దఫా 2024 ఎన్నికలు చాలా కీలకంగా మరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధానంగా వైకాపా, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ లు ఇప్పటికే రాష్ట్రంలో జనాల్లోకి వెళ్లి ఒక పార్టీ మరో పార్టీ పై విమర్శల ప్రతి విమర్శల బాణాలు సందిస్తున్నారు.తెదేపా,జనసేన అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు జనాల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు చేస్తున్నారు.అయితే చిత్తూరు జిల్లా లో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.అందులో జీడి నెల్లూరు నియోజక వర్గం ఒకటి.ఇందులో వెదురుకుప్పం, కార్వేటినగరం, పాలసముద్రం, శ్రీరంగరాజపురం, పెనుమూరు,జీడి నెల్లూరు,ఆరు మండలాలు ఉన్నాయి.నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జిడినెల్లూరు నియోజకవర్గం ఏర్పడ్డాక రెండుసార్లు వైకాపా నుంచి ప్రస్తుత డిప్యూటీ సిఎం నారాయణ స్వామి శాసనసభ్యుడు గా గెలుపొందారు.తెలుగుదేశం పార్టీ నుంచి 2014 ఎన్నికల్లో గుమ్మడి కుతూహలమ్మ,2019 ఎన్నికల్లో కుతూహలమ్మ కుమారుడు అనగంటి హరికృష్ణ పోటీ చేసి పరాజయం పాలయ్యారు.ఆతర్వాత వీరిద్దరూ టిడిపి కి రాజీనామా చేశారు.2019 లో వైకాపా అధికారం చేపట్టింది.అప్పుడు కొంత కాలం జీడి నెల్లూరులో టిడిపి క్యాడర్ ను నడిపించే వారు కరువయ్యారు. సమన్వయ కర్త నియామకం ఎట్టికేలకు టిడిపి అధిష్టానం జీడి నెల్లూరు నియోజక వర్గానికి పాలసముద్రం కు చెందిన పుత్తూరు మర్కెటింగ్ చైర్మన్, మాజీ జెడ్పిటీసి సభ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడుని సమన్వయ కర్తగా పార్టీ అధిష్టానం నియమించింది. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో నూతనంగా మండల అధ్యక్షుల నియామకం కొన్ని నెలలు పాటు తర్జనభర్జనలు అనంతరం జరిగింది. అన్ని మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాల ఏర్పాటు చేశారు.మండల సమావేశాలు నిర్వహిస్తూ మండల కమిటీలు,బూత్ కమిటీల ఏర్పాటు జరిగిపోయాయి.నియోజకవర్గ కేంద్రం లో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు దాతల సాయం తో అన్నదానం చేసే కార్యక్రమం చేపట్టారు.ఇవన్నీ సమన్వయ కర్త భీమినేని చిట్టిబాబు నాయకత్వం లో చకచకా ఏర్పాటయ్యాయి.పట్టు కోల్పోతుందిలా...జీడి నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు.ఈక్రమంలో అభ్యర్థి నియామకం విషయం లో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల అధ్యక్షులు కు సమన్వయ కర్త భీమినేని చిట్టిబాబు నాయుడు మధ్య విభేదాలు చోటు చేసుకున్నట్లు ప్రచారంలో ఉంది. తాము ఆరు మండలాల మండల అధ్యక్షులు అందరూ ప్రతిపాదించిన వ్యక్తి కి ఎమ్మెల్యే అభ్యర్థి గా భీనినేని చిట్టిబాబు అధిష్టానానికి సిఫార్సు చెయ్యకుండా థామస్ కు సిఫార్సు చేసారనే అబియోగాలతో విభేదాలు తారాస్థాయికి చేరాయి.అభ్యర్థి నియామకం పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని నియామకానికి తనకి ఎలాంటి సంబంధం లేదని భీమినేని కొట్టిపడేశారు.ఎట్టికేలకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సమన్వయ కర్త చిట్టిబాబు నాయుడు,నియోజకవర్గం లోని ఆరు మండలాల అధ్యక్షులు సమక్షం లో కార్వేటినగరం మండలా నికి చెందిన డాక్టర్ థామస్ కు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.అయితే ఇదంతా భీమినేని చిట్టిబాబు సిఫార్సు మేరకే జరిగిందని కొందరు థామస్ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు.విశేషమేమంటే నియోజకవర్గం లో జిల్లా లో ఉన్న టిడిపి ప్రముఖులు కొందరు జీడీ నెల్లూరు నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో నూతనంగా ఇంచార్జి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ థామస్,గతం లో సమన్వయ కర్త గా ఉన్న భీమినేని చిట్టిబాబు నాయుడు అంతర్మథనంలో పడ్డారని చెప్పొచ్చు. ఈ వర్గ విభేదాలు రోజు రోజుకు శృతిమించిపోతున్న నేపథ్యంలో మండల, గ్రామ స్థాయిలో క్యాడర్ పట్టు కోల్పోతుందని పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం దృష్టి సారించి పార్టీ బలోపేతం కు చర్యలు తీసుకోవాలని ద్వితీయ శ్రేణి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

దళిత డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్ర ప్రదేశ్ దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు: డప్పు కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ దళిత డప్పు కళాకారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత డప్పు కళాకారుల జిల్లా ముఖ్యల సమావేశం జగ్గయ్య అధ్యక్షతన చిత్తూరులో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దళిత డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1వ తేదీ నుండి 31 మండలాల్లో కరపత్రాలు పంపిణీ చేసి,సమావేశాలు ఏర్పాటు చేసి సెప్టెంబర్ 11న చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత డప్పు కళాకారులు పెద్ద ఎత్తున డప్పు లతో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి , డప్పు కళాకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ డప్పు కళాకారుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సంబంధిత అధికారులు జాప్యం చేయకుండా సమస్యలను పరిష్కరించాలని, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డు మంజూరు విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిడిని అరికట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు .దళిత డప్పు కళాకారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిపిఐ ఏఐటియుసి నాయకులు గోపీనాథ్ , మణి ,దాసరి చంద్ర, రఘు తో పాటు జిల్లా వ్యాప్తంగా నగిరి, పుంగనూరు, కుప్పం, పలమనేరు, పూతలపట్టు, జీ డి నెల్లూరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు వేలు, హరి, సీతాపతి, జగ్గయ్య, వెంకటేష్, శ్రీనివాసులు, ఏక్ నాదం, కేశవులు, రామ్మోహన్, కృష్ణమూర్తి, గోవిందయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పట్టణంలోని ఓఎల్ ఎల్ స్కూలు వద్ద ఏర్పాటుచేసిన మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సూరి పాకుల యువరాజ్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా ఇంచార్జ్ దండు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధతకై మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆగస్టు 2 వ వారం జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయడానికి జిల్లాలోని మండల నియోజకవర్గాల వారీగా జిల్లా నాయకులు యుద్ధ ప్రాతిపదికన ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ లు వెంకటాచలం, నరసింహులు, గోవిందు, హరికృష్ణ, జగన్నాథం, మురళి, రామనాథం, ఉమాపతి, పృథ్వీరాజ్, ఈశ్వర్,అనిల్ కుమార్, బాబు, మణి,గోవిందు, నాగభూషణం, గోవర్ధన్, రవి ఉదయ్ అంజప్ప రమణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవటం అలవాటు చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: పిల్లలకు పుస్తకాలను చదవడం అలవాటు చేసినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని శతావధాని ఆముదాల మురళి అన్నారు. ఆదివారం స్థానిక కళామందిరంలో పుస్తకాలతో కాసేపుఅనే అంశం మీద చర్చ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆముదాల మురళి మాట్లాడుతూ... తల్లిదండ్రులు పాఠ్యతర పుస్తకాలను కూడా చదివే విధంగా ప్రోత్సహించాలన్నారు. తెలుగు సాహిత్యసాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి తులసినాదం నాయుడు మాట్లాడుతూ అన్ని సందర్భాలలోనూ పుస్తకాలను బహుమతులుగా ఇచ్చే అలవాటును ప్రోత్సహించాలన్నారు. ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం అన్నారు.ఈ కార్యక్రమంలోరచయితలు మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, తారకరామా, శివ శంకర్ రెడ్డి, సంస్థ కార్యదర్శి పుష్ప, ఎల్లంపల్లి నరేంద్ర, శ్రీపురం సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతోనే బలిజలు ముందుకు సాగుతాం

-రాష్ట్ర కాపు సంక్షేమ సేన కార్యదర్శి గోపి రాయల్

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఐక్యమత్యంతోనే బలిజ కులస్తులు అందరూ ముందుకు సాగేలా కలిసికట్టుగా ఉండాలని రాష్ట్ర కాపు సంక్షేమ సేన కార్యానిర్వహక కార్యదర్శి గోపి రాయల్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్వేటినగరం శ్రీ ధర్మరాజుల దేవస్థానం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి కే. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోపి రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27శాతం బలిజ, కాపులు ఉన్నారని మనం అనుకున్న వారే రాజ్యాధికారం ఎక్కుతున్నారని పేర్కొన్నారు. మనమందరం ఓకే మాట మీద ఉంటూ మన కులస్తులైన పవన్ కళ్యాణ్ కు రాజ్యాధికారం అందించడానికి కృషి చేయాలని కోరారు. - భావితరాలకు మేలు జరగాలి మన తరం అయిపోయిన భావితరాల యువతకు మీరు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు లోకనాథ నాయుడు అన్నారు. కాపులు అభివృద్ధి చందాలంతే మొదట బలిజ కులస్తులందరూ విద్య వంతులైనప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కార్యదర్శి కడప రవి మాట్లాడుతూ మన పక్కనే ఉన్నవారు పేదవారైనప్పుడు తమకు తోచిన సహాయం అందించాలని హితువు పలికారు. జీడి నెల్లూరు కాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు కే. ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు వితరణ చేయనున్నట్లు ప్రకటించారు. కాపు సమస్యలపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నూతన అధ్యక్షుల ప్రమాణస్వీకారం

నూతనంగా ఎన్నుకున్న జీడి నెల్లూరు కాపు సంఘం అధ్యక్షులు కే.ప్రసాద్ రాయల్,కార్వేటినగరం మండల అధ్యక్షులుగా రవికుమార్, శ్రీరంగరాజపురం అధ్యక్షులు జి.నాగరాజు రాయల్, పెనుమురు మండల అధ్యక్షులు రమేష్ రాయల్, పాలసముద్రం అధ్యక్షులు సి.ఎం వెంకటష్ రాయల్, వెదురుకుప్పం మండల అధ్యక్షు లుగా చిరంజీవి రాయల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రాజశేఖర్, గాజుల నరసింహులు, యువరాజు, కుమార్ రాయల్, రాజేష్, రామూర్తి రాయల్, లోకేష్ రాయల్, కృష్ణ రాయల్, ఆరు మండలాలు చెందిన బలిజ కులస్తులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భాగంగా నూతన అధ్యక్షులను పలువురు సన్మానించారు.

పేదలకు అన్నం పెట్టడమే ఆయన లక్ష్యం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని పరిసర ప్రాంతాలలో పేద ప్రజలకు ఆకలి తీర్చడమే సేవ కార్యకర్త మధుమోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాలలో ఆకలితో ఉన్న పేద ప్రజలకు అన్నం ప్యాకెట్లను మోటార్ సైకిల్ పై తీసుకొని వెళ్లి ప్రజలకు అన్నం ప్యాకెట్లు అందించడమే ఆయన లక్ష్యం అన్నా రు. తన లాగానే మరి కొంతమంది కూడా ఇలా పేద ప్రజలకు ఆకలి తో ఉన్న వారిని గుర్తించి వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు

చికిత్సకోసం అప్సర్‌కు నగదు సహాయం

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం ముస్లిం కాలనీకి చెందిన అప్సర్ అనే యువకుడు ఇటీవల ద్విచక్ర వాహనంలో ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలయ్యాడు. మెరుగైన చికిత్స కోసం చెన్నైలోనే ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అతను త్వరగా కోలుకోవాలని కార్వేటీనగరం ఆర్‌కెఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003 బ్యాచ్ విద్యార్థులు కలిసి కుటుంబ సభ్యులకు ఆదివారం 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేఎస్ఆర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికుని ఆత్మహత్య

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిత్తూరు వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈశ్వం,కట్టమంచి వినాయక గుడి వీధి చిత్తూరు టౌన్ వృత్తి పారిశుద్ధ్య కార్మిక పని చేసేవాడు విపరీతమైన కడుపునొప్పితో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ భరించలేని కడుపు నొప్పిని తట్టుకోలేక తన ఇంటిలో ఫ్యాన్ కొక్కీకి చీరతో ఉరివేసుకొని మృతి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై మృతుని తల్లి ఫిర్యాదు చేయగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రాజుపేట గ్రామ పంచాయతీ కి చెందిన యానాది కాలనీ ప్రజలు కొంత కాలంగా త్రాగునీటి సమస్య తో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిసి భరత్ సింగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయల వ్యయంతో తెలుగు దేశం పార్టీ నాయకుల సహకారంతో తాగునీటి ట్యాంకు నిర్మాణం పనులు పూర్తి చేసి ఆదివారం మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజల దాహార్తిని తీర్చడానికి తనవంతు సహాయ సహకారాలు అందించి త్రాగునీటి సమస్య ను పరిష్కరించిన భరత్ సింగ్ చారిటబుల్ ట్రస్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం తాగునీటి సమస్య తీరడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భరత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముని రత్నం, బీఆర్‌డీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సురేష్ బాబు, మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునస్వామి, పత్ర నారాయణాచారి, తెదేపా నాయకులు సీతాపతి, రామకృష్ణప్ప, చిన్నికృష్ణ, చలపతి, వెంకటాచలం పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ఇరికిపెంట బంగ్లా వద్ద డా.వైఎస్ రాజశేఖరరెడ్డి ఫౌండేషన్ (అమెరికా)వారి ఆధ్వర్యంలో నూతనంగా ప్రయాణికుల కోసం నిర్మించిన బస్ షెల్టర్‌ను మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్మీ జవాన్ మృతి

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు మండలం అయ్యప్ప గారి పల్లి పంచాయతీ తోటవారి పల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ హేమంత్ కుమార్ (37)ఉద్యోగ రీత్యా చండీఘర్‌లో హవల్దారుగా పని చేస్తున్నాడు. ఆదివారం అనారోగ్య కారణంగా ఆర్మీ క్యాంపస్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. హేమంత్ కుమార్ కి భార్య వందన, ఒక పాప ,ఒక బాబు, చాలాకాలంగా పాకాల భారతంమిట్ట నందు భార్య పిల్లలు నివసించేవారు. గత మూడు నెలలుగా తోటవారి పల్లి గ్రామంలో తల్లిదండ్రులు అనారోగ్య కారణంగా గ్రామంలో నివసిస్తున్నారు. పది రోజుల క్రితమే విధులు నిమిత్తం చండీఘర్‌కి వెళ్ళాడు. మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు బంధువులు చండీఘర్ పయనమయ్యారు. పది రోజులు క్రితం గ్రామంలో కలివిడిగా తిరిగిన జవాన్ హేమంత్ కుమార్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర- కార్వేటినగరం : కార్వేటీనగరం మండల పరిధిలోని ద్విచక్ర వాహనాల రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ దస్తగిరి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు బైక్ నడపరాదని, పిల్లలకు బైకులు ఇచ్చి తల్లిదండ్రులు ప్రమాదాలకి గురి చేయకూడదని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి బైకులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా బైకులు డ్రైవ్ చేసి ప్రమాదాలకు గురి చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా సాయంత్రం కార్వేటినగరం స్థానిక పెట్రోల్ బాంక్ వద్ద బైక్ లను తనిఖీ చేస్తూ డ్రంకని డ్రైవ్ టెస్ట్లో పట్టుబడ్డ వారికి పెనాల్టీ వేస్తున్న ఎస్ఐ దస్తగిరి. ఈయన వెంట ఏఎస్ఐ మునికృష్ణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

బియ్యం మరియు కందిపప్పులను మార్కెట్ ధరలు కంటే తక్కువ ధరలతో

ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి: అధిక ధరల నియంత్రణలో భాగంగా తిరుపతి జిల్లాలో బియ్యం కిలో రూ.44, మరియు కందిపప్పులను కిలో రూ. 145 చొప్పున తక్కువ ధరలకే అమ్మేలా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజీ తెలిపారు. నేడు రైతు బజార్ల నందు 14 బియ్యం అమ్మకాల కౌంటర్లు, మరియు 55 కందిపప్పు అమ్మకాల కౌంటర్ల లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో జిల్లా పౌర సరఫరాల శాఖ మరియు రైస్ మిల్లర్లు, కందిపప్పు డీలర్ల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కౌంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

విశ్వం స్కూల్లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక జీవకోనలోని విశ్వం హై స్కూల్ నందు ఆదివారం సప్తగిరి ఐ కేర్ సెంటర్ మరియు విశ్వం విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ప్రముఖ ఐ స్పెషలిస్ట్, ఆప్తలమిక్ సర్జన్ డాక్టర్ ఐ.తనుష నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఐ.తనుష సుమారు 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో చాలా మంది ప్రజలు కంటి జబ్బులతో బాధపడుతున్నారు అని,కంటి పరిక్షలు చేయించుకునే వెసులుబాటు లేకపోవడం వల్లనో, నిర్లక్ష్యం వల్లనో, అవగాహన లేకపోవడం వల్లనో వారు చికిత్సకు దూరంగా ఉంటున్నారు,తమకు కంటి జబ్బు ఉన్నా గుర్తించకుండా నెట్టుక వస్తున్నవారున్నారు వారందరికీ ముందు అవగాహన కల్పించదానికి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,తమ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి,ఎస్.వీ.యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ఐ.వీ.రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంగమాంబ ధ్యాన మందిరం పనులు పరిశీలించిన ఏపీ సిఎస్

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ధ్యాన మందిరం నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి ఈవో ఎవి ధర్మారెడ్డి తో కలసి ఆదివారం పరిశీ లించారు. నిర్మాణ పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆకాశ గంగలో జరుగుతున్న అభివృద్ధి పనులను డాక్టర్ జవహర్ రెడ్డి పరిశీలించారు. నిర్ణీత వ్యవధిలోగా పనులు పూర్తి చేసేలా దాతలు, వారు నియమించిన కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. శ్రీ అంజనా దేవి , శ్రీ బాలాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆయన సుప్రభాత సేవలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈ జగదీశ్వర రెడ్డి, ఆరోగ్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ఈఈ జగన్మోహన్ రెడ్డి

ఎమ్మెల్యేచే ఇంటి పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం గోవిందరావు పంచాయతీకి చెందిన 79మందికి ఆదివారం స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చేతుల మీదుగా ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ గ్రామస్థులకు చాలా కాలంగా ఇంటి పట్టాలు లేక పోవడంతో తమ సమస్యను 2019 ఎన్నికల సందర్భంగా స్థానికులు బియ్యపు మధుసూదనరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎమ్మెల్యేగా గెలవడంతో అధికారులతో చర్చించి గోవిందరావుపల్లె పంచాయతీ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేయించారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, పరిశీలకులు ఒడురు గిరిధర్ రెడ్డి, గోవిందరావుపల్లి మాజీ సర్పంచ్ కోటి, సుబ్బరాయలు, చంద్రయ్య, గురవయ్య, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజురెడ్డి, గోరా, కొల్లూరు హరి నాయుడు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

వెంకట రామాపురంలో వైభవంగా మాతమ్మ తిరునాళ్ళు

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని వెంకట రామాపురం, ఆదిఆంధ్రవాడ గ్రామంలో మాతమ్మ తిరునాళ్ళు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి మాతమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానిక టీడీపీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. యువకులు డప్పులు, బాణాసంచా మోతతో హోరెత్తించారు. ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి, మాజీ ఎంపిపి ఆరి దొరస్వామినాయుడు, చినబాబు, జనార్దన్ చౌదరి, ఉమాపతి నాయుడు, లీలా కృష్ణ, కొట్టే నరసింహారెడ్డి,కోరా హరిప్రసాద్, డిల్లీ నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మునిరామిరెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, చంద్రబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పోలీస్ స్టేషన్‌వద్ద వైఎస్సార్సీపీ నాయకుల బైఠాయింపు

విశాలాంధ్ర - సూళ్ళూరుపేట : సూళ్లూరుపేట లో అధికార వైసీపీ కి చెందిన మునిసిపల్ కో అప్షన్ సభ్యుడు కళత్తూరు సునీల్ రెడ్డిని స్థానిక పోలీసులు ఆదివారం రౌడీ షీట్ కౌన్సిలింగ్ కోసం పోలీస్ స్టేషన్ కు పిలిపించి అదుపులోకి తీసుకోవడంపై వివాదం చెలరేగింది, సునీల్ రెడ్డిని విడిచి పెట్టాలంటూ ఒక వర్గానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగడం తో పరిస్థితి ఉద్రిక్తముగా మారింది , దాంతో పాటు పట్టణ వైసీపీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి,మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని లోపలకు వెళ్లి సునీల్ రెడ్డిని చుపించాలంటూ,వెంటనే పంపించాలంటూ శ్రీమంత్ రెడ్డి ,శేఖర్ రెడ్డి అక్కడే బైఠాయించడం తో పరిస్థితి మరింత జటిలంగా మారింది దీంతో ఇంచార్జి నరసింహులు సర్ది చెప్పి కళత్తూరు సునీల్ రెడ్డిని పది నిమిషాలలో వదిలిపెట్టడం జరుగుతుందని చెప్పి ఒప్పించి వదిలిపెట్టడం తో గొడవ సర్దుమణిగింది. ఈ సందర్భముగా మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ప్రెస్ తో మాట్లాడుతూ అధికార పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని ,తరచూ పోలీసులు దౌర్జన్యం చేయడాన్ని ఆయన ఖండించారు, ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధికి ద్రోహం చేసిన మోడీనీ ఎండ కట్టాలి !

మోడీకి మోకరిల్లుతున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలి : పి.మురళి

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ద్రోహం చేసి అభివృద్ధికి ఏమాత్రం సహకరించని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆంధ్ర రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి స్పష్టం చేశారు ఆదివారం ఉదయం 11 రేణిగుంట మండల సమితి సమావేశం పంచాయతీ ఆఫీస్ వద్ద జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి మురళి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసినా జగన్మోహన్ రెడ్డి పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా మౌనవహించడం రాష్ట్ర అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచడమేనని మండి పడ్డారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన దుర్మార్గపు పాలనగా కార్పొరేటర్లకు అనుకూలంగా ప్రజలకు తీరని భారాల మోపుతూ అత్యంత పాచికంగా పాలన చేస్తున్నాడని దుయ్య బట్టారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ ఈ దేశాన్ని దివాలా దీవించే పరిస్థితి కి తీసుకొస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా అంటే నిరుద్యోగ సమస్య పరిష్కరించడం, పరిశ్రమలు తీసుకురావడం, రైతులకు సాగునీరు అందించడం, దళితులు, మైనారిటీలు, మహిళలకు రక్షణ కల్పించడం లాంటి అభివృద్ధి పనులు చేయకుండా రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నాడని మండిపడ్డారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఇద్దరు కూడా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అరాచక పాలన కొనసాగిస్తున్నారని వీరిని అధికారం నుండి దింపకపోతే దేశానికి గడ్డుకాలం వస్తాదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రులను విచ్చలవిడిగా బూతులు తిట్టే కార్యక్రమాన్ని చేయిస్తున్నాడని అందుకు కారణం నాని, చవాకులు పేలుతూ ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారని ఇలాంటి వారిని కట్టడి చేయడంలో ముఖ్యమంత్రి పూర్తిగా వైఫల్యం చెందాడని విమర్శించారు. ప్రజలపై భారం మోస్తున్న కరెంట్ ఆర్టీసీ నిత్యవసర సరుకులు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వైసిపి అధికారం వచ్చిన తర్వాత గత ఏడుసార్లు ప్రజలను లూటీ చేసే విధంగా ట్రూ అప్ కరెంట్ చార్జీలు పెంచడం దారుణమని ప్రభుత్వంపై మండిపడ్డారు మోడీ నరహంతక పాలన చేస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ విధానాల్ని నేను సపోర్ట్ చేస్తున్నానని చెప్పడం ఎంత వరకు సమంజసమో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాళహస్తి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య కే.రాధాకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్ సిపిఐ మండల కార్యదర్శి జెవి చలపతి సమితి సభ్యులు మోహన్ రెడ్డి ఖాదరవల్లి మురళి తిరుపాల్ చాముండేశ్వరి పాల్గొన్నారు

పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం :మాజీ ఎమ్మెల్యే హేమలత

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా పార్టీని బలోపేతం చేస్తున్నామని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత పేర్కొన్నారు మండలంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ బస్సు యాత్రను పచ్చాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి సత్యవేడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హేమలత,మాజీ ఎంపీ పనబాకలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు,లు మాట్లాడుతూ దేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏపీ రాజకీయాల్లో టీడీప దూకుడు పెంచిందన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరు టీడీపీ నేతలు బస్సు యాత్రలు ప్రారంభించారు. మూడు జోన్‌లలో ఐదు బస్సుల్లో టీడీపీ యాత్ర కొనసాగించారన్నారు, మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టీడీపీ నేతలు 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో బస్సు యాత్ర ప్రారంభంతో బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని టీడీపీ నేతలు అంటున్నారు. రాజకీయాల్లో టీడీపీ ఇప్పటికే దూకుడు పెంచింది. రాబోయే రోజుల్లో మరింత యాక్టివ్ అయ్యేందుకు కసరత్తు చేస్తోంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో అనేక జిల్లాల్లో పర్యటిస్తున్నారు. మరో వైపున భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో టీడీపీ నేతలు బస్సు యాత్ర చేపట్టారు. మూడు జోన్‌లుగా విభజించి ఐదు బస్సుల్లో టీడీపీ యాత్ర సాగుతోంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, రాష్ట్ర మేదర సంఘం మాజీ చైర్మన్ సుందరయ్య , భాస్కర్ యాదవ్, ముని రాజా, వెంకటాచలం, మధు నాయుడు, రవి నాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు

ప్రైవేటు ఫామ్ హౌస్ అభివృద్ధిపై హౌసింగ్ శాఖకు ఎంత ప్రేమో?

విద్యుత్ స్తంభాలను మార్చడానికి ట్రాన్స్కో కు నాలుగు లక్షలు చెల్లింపుపై విమర్శలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయతీ పరిధిలోని చెన్నేరి గ్రామానికి సమీపంలో ఓ ప్రైవేటు ఫామ్ హౌస్ అభివృద్ధి పట్ల స్థానిక హౌసింగ్ శాఖ అధికారులు ఎనలేని ప్రేమ చూపుతోంది. ఇందులో బాగానే ప్రైవేటు ఫామ్ హౌస్ అభివృద్ధికి సంబంధించి రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వేరేచోటకు మార్చడానికి సత్యవేడు హౌసింగ్ శాఖ అధికారులు దాదాపు మూడు లక్షల ఎనభై వేల రూపాయలను విద్యుత్ శాఖ అధికారులకు చెల్లించిన ఉదంతం బయటపడింది.వివరాలు ఇలా ఉన్నాయి.చెన్నేరి గ్రామానికి సమీపంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో చెన్నైకి చెందిన నాగేంద్ర తదితరులు ఫామ్ హౌస్ను ఏర్పాటు చేస్తున్నారు.ఒకపక్క ఫామ్ హౌస్ అంటూనే మరోపక్క లేఅవుట్ల తరహాలో విశాలంగా రోడ్లను నిర్మిస్తున్నారు.ఈ నేపథ్యంలో సత్యవేడు టు ఊతుకోట ప్రధాన రోడ్డు మార్గంలో చెన్నేరి గ్రామం సమీపము నుంచి ప్రైవేటు వ్యక్తి అభివృద్ధి చేస్తున్న ఫామ్ హౌస్ కు విశాలంగా డబుల్ రోడ్డు తరహాలో గ్రావెల్ రోడ్డు నిర్మించారు.ఈ రోడ్డు మార్గం నుంచి జగనన్న కాలనీ కూడా వెళ్లాల్సి ఉంది.అయితే రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు,ఫామ్ హౌస్ రోడ్లకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాలను వేరే చోటికి మార్చడానికి అవసరమయ్యే అంచనా వ్యయాన్ని పూర్తిగా ఫామ్ హౌస్ యజమాని చెల్లించాల్సి ఉంది.కానీ ఇక్కడే తెరచాటు వ్యవహారాలు ఏమి జరిగిందో ఏమో కానీ స్థానిక హౌసింగ్ అధికారులు రంగంలో దిగి ప్రైవేటు ఫామ్ హౌస్ అభివృద్ధిపై ప్రేమ కురిపించారు.ఈ నేపథ్యంలో జగనన్న కాలనీకి అడ్డు గా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వేరేచోట మార్చాలన్న నెపంతో హౌసింగ్ అధికారులు దీనిపై అంచనా వేయాలని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనా వ్యయాన్ని సిద్ధం చేశారు.దాదాపు 9 విద్యుత్ స్తంభాలను తొలగించి వేరేచోట మార్చడానికి అంచనా వ్యయం 3,80,000 వేల రూపాయలను హౌసింగ్ శాఖ అధికారులు స్థానిక విద్యుత్ శాఖకు డిపాజిట్టు చేశారు. అయితే చెన్నైకి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి అభివృద్ధి చేస్తున్న ఫామ్ హౌస్ కు అనుకూలంగా హౌసింగ్ శాఖ అధికారులు వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వెలుగుతున్నాయి.పైగా అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ఫామ్ హౌస్ యజమాని చెల్లించాల్సిన డిపాజిట్ సొమ్మును హౌసింగ్ శాఖ చెల్లించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఫామ్ హౌస్ యజమానికి అనుకూలంగా స్థానిక గృహ నిర్మాణ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తోంది.విద్యుత్ స్తంభాలను ఒక చోట నుంచి మరోచోటకు మార్చడానికి అంచనా సొమ్మును విద్యుత్ శాఖకు చెల్లించి ప్రజా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంపై విమర్శలు లేకపోలేదు.ఇంత జరుగుతున్న సంబంధిత హౌసింగ్ శాఖ డిఈ శ్రీనివాసరావు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.దీంతోపాటు ఫామ్ హౌస్ ఏర్పాటులోనూ అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటివరకు ఎలాంటి పంచాయతీ అనుమతులు లేకనే ఇష్టారాజ్యంగా గ్రావెల్ రోడ్లను విశాలంగా వేస్తున్నారు.ఒకపక్క వ్యవసాయ క్షేత్రం అంటూనే మరోపక్క అంతర్గత రోడ్లు విశాలంగా వేయడంపై స్థానికులు పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.హౌసింగ్ శాఖ డిపాజిట్ సొమ్ము చెల్లింపు పై సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ విజయ్,వెంకటేష్ను వివరణ త్వరగా విద్యుత్ స్తంభాలు మార్చడానికి హౌసింగ్ శాఖ అంచనా సొమ్ము చెల్లించింది వాస్తవమే అన్నారు.ఏది ఏమైనా దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను మార్చడానికి ఫామ్హౌస్ యజమాని చెల్లించాల్సిన డిపాజిట్ సొమ్మును హౌసింగ్ శాఖ చెల్లింపు అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మీ వెంటే మేమంతా..

వైసీపీకి అండగా మైనారిటీలు

జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవడమే లక్ష్యం

వైసీపీ మైనారిటీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మగ్దూమ్ వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలోని మైనారిటీలందరూ వైసీపీ వెంటే ఉన్నారని, 2024లో మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవడమే లక్ష్యమని వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. మగ్దూమ్ మొహిద్దీన్ అన్నారు. ఆదివారం దర్గావీధిలో వైసీపీ మొనారిటీ విభాగం నూతన కార్యాలయాన్ని మైనారిటీ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ గతంలో కూడా 2014 నుండి 2019 వరకు మైనారిటీ కార్యాలయాన్ని నిర్వహించామన్నారు. ప్రస్తుతం మైనారిటీల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వీలుగా పెద్ద మసీదువీధి, దర్గావీధి, సాధుపేట, బనిగిసాహెబ్ పేటలకు దగ్గరగా దర్గావీధిలో మైనారిటీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇక పై మైనారిటీ పత్రికా సమావేశాలన్నీ ఇక్కడ నుండే నిర్వహిస్తామన్నారు. అలాగే ఇటీవల కాలంలో ప్రతిపక్ష పార్టీలు నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసన్నారు. ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డికే తిరిగి పట్టం కడతారని తెలిపారు. కొండూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల పార్టీ అని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తూ ప్రజల ఆశీర్వాదాలు పొందుతున్నారని ప్రజలందరూ వైసీపీ వెంట ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అను నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ లేని పోని నిరాధారమైన నిందలు వేస్తూ ప్రజలను వైసీపీ నుండి దూరం చేయాలనే కుటిల యత్నం చేస్తున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. వైసీపీకి 85 శాతం ముస్లిం ఓటు బ్యాంక్ ఉందని స్పష్టం చేశారు. గూడూరు పట్టణ మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఒక వేదికగా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మగ్దూమ్, కొండూరు సునీల్ రెడ్డి, బాబు, జమీర్, షబ్బీర్, కొట్టు అశోక్, సందాని బాషా, యస్దాన్, అర్షద్, షాకిర్, బిఎస్ఎన్ఎల్ యస్దాని, నయీమ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

టిడ్కోలో పారిశుద్ధ్యం పడక

దుర్గంధంతో అల్లాడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో టిట్కో గృహ సముదాయం చెత్తా చెదారంతో నిండిపోతోంది. ఎక్కువ రోజులు చెత్త నిల్వ ఉంటుండడంతో దుర్గంధం వ్యిపిస్తోంది. గూడూరు పట్టణంలో అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల కోసం గత ప్రభుత్వం టిడ్కో ఆధ్వర్యంలో బహుళ అంతస్థు భవన సముదాయాలను నిర్మించింది. 5400 గృహాలు నిర్మిస్తే మౌలిక సదుపాయాల వేమితో కేవలం ఇప్పటివరకు 350 కుటుంబాలు మాత్రమే టిడ్కో గృహాలలో చేరారు. తక్కువ కుటుంబాలు ఉండడంతో మున్సిపల్ అధికారులు టిడ్కో గృహాలపై శ్రద్ధ చూపడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. పది రోజులుగా చెత్త చెదారం తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రతి ఇంటికి మున్సిపాలిటీ తడి, పొడి చెత్తలకు వేర్వేరుగా బిన్స్ పంపిణీ చేశాలని, అలాగే టిడ్కో గృహాలలో నివసిస్తున్న లబ్దిదారులకు కూడా బిన్స్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య మెరుగు చర్యలు తీసుకోవాలని టిడ్కో లబ్దిదారులు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

శాస్త్రోక్తంగా మహాకుంభాభిషేకం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం నెల్లిమానుకండ్రిగలో నూతనంగా నిర్మించిన చండీకా పరమేశ్వరి సమేత చక్రేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. నెల్లిమానుకండ్రికలో శ్రీ చండికాంబికా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో చండికా పరమేశ్వరి సమేత చక్రేశ్వర స్వామి ఆలయం నూతనంగా నిర్మించారు. శ్రీ చండీకాంబికా పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు సింగరాజం ప్రకాశం శాస్త్రి దంపతుల ఆధ్వర్యంలో సింగరాజం మణికంఠశర్మ సారథ్యంలో వేద పండితులు మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన కలశాలను ఊరేగింపుగా ఆలయ శిఖరం పైకి తీసుకువెళ్లి స్వామి అమ్మవార్ల శిఖర కలశానికి కలశాభిషేకం నిర్వహించారు. ఇక మొదట చండికా పరమేశ్వరిదేవికి తదుపరి చక్రేశ్వరస్వామికి కలశాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రాతి ధ్వజస్తంభానికి కలశాభిషేకం జరిపారు. అదేవిధంగా స్వామి అమ్మవార్లకు విశేష అలంకారాలు చేసి ధూప, దీప నైవేద్యాలు నివేదించి హారతులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు ముక్కంటి ఆలయంలో అమావాస్య ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సోమవారం అమావాస్య ఉత్సవం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమావాస్యను పురస్కరించుకుని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులను రాత్రి 7గంటలకు పురవీధుల్లో ఊరేగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన

విశాలాంధ్ర - తిరుపతి : డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ తెలిపారు.

గూడూరులో జోరున వర్షం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశంలో మేఘాలు అలుముకున్నాయి. వేగంగా గాలులు వీచాయి. ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ట్రాన్స్ కో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో పట్టణం గాఢాంధకారంగా మారింది. వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం గుంతలు తవ్వి పూడ్చకపోవడంతో ఆ గుంతల్లో నీరు చేరింది. విహన చోదకులు, పాదచారులు రాకపోకలు సాగించడంలో తీవ్ర అవస్థలు పడ్డారు. రైల్వే అండర్ బ్రిడ్జి -2 వద్ద మురుగునీరు, వర్షపునీరు కలిసి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

రవాణా చెక్ పోస్టులో నగదు రహిత విధానం: డిటిఓ

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలోని రవాణా చెక్పోస్టులలో నగదు రహిత విధానం అమలులోకి వచ్చినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి సీతారామిరెడ్డి ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. చెక్పోస్టులలో చెల్లించాల్సిన బార్డర్ టాక్స్, టెంపరరీ పర్మిట్ ఫీజు, వాలంటరీ టాక్స్ అపరాధ రుసుం తదితర రకాల చెల్లింపులు క్యూ ఆర్ కోడ్ ద్వారా కానీ శాఖాపరమైన వెబ్సైట్ ద్వారా కానీ రవాణా శాఖకు పూర్తి గా నగదు రహిత విధానంలోనే చెల్లించాలని వాహనదారులకు జిల్లా రవాణా శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ఈ విధానాన్ని కొద్ది రోజుల క్రితమే అమలులోకి తెచ్చామని అన్నారు. తాత్కాలిక అనుమతులు, స్వచ్ఛంద పన్ను రసీదుల జారీకి ఆర్టిఏ చెక్పోస్టుల్లో ఇకపై నగదు లావాదేవీలు అనుమతించేది లేదని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వాహన యజమానులు, డ్రైవర్లు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి యాప్ ద్వారానే తాత్కాలిక అనుమతుల కొరకు స్వచ్ఛంద పన్నులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్ పోస్టుల్లో ఎవరికీ ఎటువంటి నగదు ఇవ్వవలసిన అవసరం లేదని, ఆన్లైన్ లో పొందిన రశీదును చూపించి రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చని వారు తెలిపారు.

నేతన్న నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజవర్గంలో ఈనెల 21-07-2023 తేదీన నేతన్న నేస్తం పథకమును వెంకటగిరి లో లాంచ్ చేయుటకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి మున్సిపాలిటీలోని వార్డు కౌన్సిలర్లకు నాయకులుకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21 తేదీన జరుగు ముఖ్యమంత్రి బహిరంగ సభను అందరు కలిసి జయప్రదం చేయాలని కౌన్సిలర్లకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.